# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 146 | విశాఖపట్నం | 26-2-2026 గురువారం | చీఫ్ ఎడిటర్ : ఎల్. కృష్ణారావు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 146 | VISAKHAPATNAM | 26-2-2026 THURSDAY | CHIEF EDITOR: L.KRISHNA RAO | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇన్‌చార్జ్: డి. లావణ్య

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902



Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram




2లో

ఇల్లంతా నోట్ల కట్టలే! ప్రభుత్వ అధికారి ఇంట్లో

## రూ.4 కోట్ల నగదు స్వాధీనం

## హైబీపీ ఉంటే చాలా జాగ్రత్తగా ఉండాలి..!



6లో



2లో

## శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ కూర్మారావు సస్పెండ్

## వెలిగొండ ప్రాజెక్టు పనులను

# పరిశీలించిన చంద్రబాబు

**మార్కాపురం, పతాకం న్యూస్:** జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులని నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. బుధవారం మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులని సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నానని, అలాగే మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు మనదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ కావాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు చూశానని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని అన్నారు. 2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని ప్రస్తావించారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్త నడకన సాగాయని విమర్శించారు. 2014 నుంచి 2019 మధ్య పనులు పరుగులు పెట్టించానని తెలిపారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు పైగా సాగులోకి వస్తాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## నందీశ్వర ఆలయంలో

# జగన్ ప్రత్యేక పూజలు



**పులివెందుల, పతాకం న్యూస్:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బుధవారం నందిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన నందీశ్వర ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ముఖ్యంగా తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వివాదం నేపథ్యంలో జగన్ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. జగన్ ఈ కార్యక్రమంలో పూర్తిగా హిందూ సంప్రదాయ పద్ధతిలో పాల్గొన్నారు. పంచె కట్టుకుని, సాంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక హోమంలో జగన్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా వేద పండితులు నిర్వహించిన క్రతువుల్లో ఆయన చురుగ్గా పాలుపంచుకున్నారు. స్వామివారికి జరిగిన అభిషేకాలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం పలికారు. ఈ పర్యటన కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా, బలమైన రాజకీయ సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

## రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి

# పెద్దపీట: లోకేశ్



**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసి, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం 'క్లస్టర్ బేస్డ్' విధానంతో ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. సూపర్-6 హామీల్లో భాగంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనపై ప్రభుత్వ ప్రణాళికను ఆయన వివరించారు. ఈ కొత్త విధానంలో భాగంగా (తరువాయి 2వ పేజీలో)



## 'డయేరియా' మరణాలపై ధర్నాన ప్రసాదరావు ఫైర్

2లో

## మోడీకి ఘన స్వాగతం పలికిన నెతన్యాహు

4లో




పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..

అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..

పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

## సంక్షోభం

ఉక్రెయిన్ సంక్షోభం ఐదవ సంవత్సరంలో ప్రవేశించింది. దీనికి బాధ్యులైన నాటో కూటమి దేశాలు ఎలా, ఎప్పుడు ముగింపు పలుకుతాయో తెలియటం లేదు. ఉక్రెయిన్ తాజా సంక్షోభానికి నాలుగేళ్లు నిండినప్పటికీ నిజానికి 2014 నుంచి కొనసాగుతున్నది. తమకు వ్యతిరేకంగా నాటో విస్తరణ పేరుతో ఉక్రెయిన్‌కు సభ్యత్వమిచ్చి తమ ముంగిటకు అణ్వాయుధాలను మోహరించాలన్న అమెరికా ఎత్తుగడలను పమ్ము చేస్తూ గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియా ద్వీపాన్ని రష్యా ఆ ఏడాది విలీనం చేసుకుంది. ఉక్రెయిన్ పాలకులు అప్పటి నుంచి రష్యన్లు మెజారిటీగా ఉన్న తమ డాన్‌బాస్ ప్రాంతంపై దాడులకు మిలిటరీని దించారు. దానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తలెత్తిన తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇచ్చింది. సైనిక చర్య ప్రారంభించినప్పటి నుంచి నాలుగేళ్ల కాలంలో 26 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలకు చొచ్చుకుపోతున్నది. ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను సింహావలోకనం చేసుకుంటే చిక్కుముడులు అంత తేలికగా విడిపోయేట్లు లేవు. ఇప్పుడున్న యథాతథ స్థితిలో పోరు ముగించటానికి తాము సిద్ధమేనని, అయితే డాన్‌బాస్ తూర్పు ప్రాంతంలో తమ మిలిటరీ అక్కడే ఉండా లని జెలెన్‌స్కీ పట్టుబడుతున్నాడు. ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని, దాని మిలిటరీ బలం, ఆయుధాలను పరిమితం చేయాలని, మరేదేశ మిలిటరీ ఏ రూపంలోనూ ఉక్రెయిన్ గడ్డ మీద ఉండకూడదని పుతిన్ పలుమార్లు చెప్పాడు. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా, మిలిటరీ రవాణాకు కీలకమైన రైల్వేలు, రోడ్లు ఈ ప్రాంతంలోనే ఉన్నందున వాటిని వదులుకొనేందుకు పుతిన్ సిద్ధంగా లేడు. తమ దేశాన్ని హారతి పళ్లెంలో పెట్టి రష్యాకు ఇవ్వటానికి సిద్ధంగా లేమని జెలెన్‌స్కీ చెప్పాడు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ఖండంలో దీర్ఘకాలం సాగిన పోరుగా ఇప్పటికే చరిత్రలో ఉక్రెయిన్ సంక్షోభం నమోదైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. ఏ దేశం కూడా ఎదుర్కోని తీవ్రమైన ఆంక్షలను రష్యా మీద నాటో కూటమి దేశాలు అమలు చేస్తున్నాయి. రష్యాతో వాణిజ్య లావాదేవీలు నిర్వహించే భారత్ తదితర దేశాల మీద కూడా అపరాధ పన్నుల విధింపు, ఇతర చర్యలు తీసుకుంటామని అమెరికా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఉక్రెయిన్ పోరులో రెండు దేశాలకు జరిగిన నష్టాల గురించి పరస్పరం అతిశయోక్తులు తప్ప నిజానిజాలు వెల్లడి కావటం లేదు. రెండు వైపులా 20 లక్షల మంది సైనికులు గాయపడటం లేదా మరణించి ఉంటారన్నది ఒక అంచనా. పన్నెండున్నర లక్షల మంది రష్యన్లు మరణించినట్లు ఉక్రెయిన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సి ఎస్ఐఎస్ అనే సంస్థ 3.25 లక్షల మంది మరణించటంతో సహా పన్నెండు లక్షల మంది రష్యా వైపు బాధితులు ఉన్నట్లు చెబుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏ పోరులోనూ ఇంత నష్టం జరగలేదు. మొత్తం పోరులో మరణించిన తమ సైనికులు 55 వేల మందే అని జెలెన్‌స్కీ చెప్పాడు. అయితే సిఎస్ఐఎస్ అంచనా ఉక్రెయిన్‌లో 1.4 లక్షల మంది మరణించటంతో సహా గాయపడిన వారిని కలుపుకుంటే ఆరు లక్షలని పేర్కొన్నది. అయితే ఇవి నిజమైతే అటు రష్యా, ఇటు ఉక్రెయిన్‌లో వాటికి వ్యతిరేకంగా జనం ఎందుకు వీధుల్లోకి రావటం లేదన్నది ప్రశ్న. నాలుగేళ్లలో 15,168 మంది సాధారణ ఉక్రెనియన్లు మరణించారని, 41,534 మంది గాయపడ్డారని ఐరాస మానవ హక్కుల సంస్థ చెప్పింది. దాడుల కారణంగా ఉక్రెయిన్ జనాభా 4.2 కోట్ల మందిలో నాలుగో వంతు మంది ఇతర దేశాలకు తరలిపోయినట్లు చెబుతున్నారు. యాభై తొమ్మిది లక్షల మంది దేశాన్ని వదలగా వారిలో 54 లక్షల మంది ఐరోపా దేశాలకు వెళ్లారు. రష్యా ఆధీనంలోని ప్రాంతాలలో 50 లక్షల మంది నివశిస్తున్నారు. క్రిమియాతో సహా 26 శాతం భూ భాగాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. అయితే జెలెన్‌స్కీ దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను తీసి వేస్తే ఆ మొత్తం 20 శాతానికి తగ్గినట్లు మరొక అంచనా. గత మూడు సంవత్సరాల్లో పెద్దగా రష్యన్లు ముందుకు పోలేదని మరి కొందరు చెబుతున్నారు. ఈ సంక్షోభానికి ముందు 2021లో రష్యా మిలిటరీ బడ్జెట్ 66 బిలియన్ డాలర్లు ఉండగా మరుసటి ఏడాది 102 బి.డాలర్లకు, తరువాత 109, మరుసటి ఏడాది 149 బి.డాలర్లకు చేరింది. 2025లో దాదాపు ఇదే మొత్తం ఖర్చయి ఉండవచ్చు. 15 శాతం తగ్గిందని కూడా కొందరి అంచనా. వర్తమాన సంవత్సరంలో ఏడు శాతం తగ్గించేందుకు నిర్ణయించినట్లు రాయిటర్స్ పేర్కొన్నది. ఉక్రెయిన్ రక్షణ ఖర్చు 2021లో 6.9 బిలియన్ డాలర్లు కాగా రష్యా సైనిక చర్య ప్రారంభమైన తరువాత 2022లో 41 బి.డాలర్లు, తరువాత రెండు సంవత్సరాల్లో ఏడాదికి 65 బి.డాలర్లు, 2025లో 71 బి.డాలర్లకు చేరిందని అంచనా. రష్యా తన స్వంత నిధులను కేటాయించగా ఉక్రెయిన్‌కు అమెరికా, ఐరోపా దేశాలు 300 బిలియన్ డాలర్లు సమకూర్చాయి. అందుకే ఇది ఆచరణలో నాటో-రష్యా పోరుగా మారింది. రష్యా సైనిక చర్య ప్రారంభం నుంచి నాలుగేళ్లలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయింది. రష్యా ప్రధాన కేంద్రీకరణ మౌలిక సదుపాయాలను నాశనం చేయటం, ఆర్థిక మూలాలను దెబ్బ తీయటంపైనే కొనసాగుతున్నది. విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా ఫ్యాక్టరీలను నడిపేందుకు డీజిల్ జనరేటర్లను వినియోగిస్తున్నా పరిమితంగానే ఉత్పత్తి జరుగుతున్నది.

### ఇల్లంతా నోట్ల కట్టలే! ప్రభుత్వ అధికారి ఇంట్లో

## రూ.4 కోట్ల నగదు స్వాధీనం



**ఒడిశా, పతాకం న్యూస్:** ఒడిశాలోని కటక్ సర్కిల్ గనుల శాఖ ఉప సంచాలకుడు దేబబ్రత మహంతి ఇంట్లో 4 కోట్ల రూపాయల నగదును విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా చరిత్రలోనే ఓ అధికారి నుంచి ఇంత పెద్దమొత్తంలో నగదు బయటపడటం ఇదే తొలిసారి. లైసెన్స్ పొందిన ఓ బొగ్గు విక్రేత నుంచి 30 వేలు లంచం తీసుకుంటుండగా మహంతిని విజిలెన్స్ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసిన అధికారులు, మహంతిని అరెస్టు చేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలతో మహంతిని అరెస్టు చేసిన అనంతరం విజిలెన్స్ అధికారులు మూడు చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో 4 కోట్లు నగదును స్వాధీనం చేసుకున్నారు. కటక్‌లో ఉన్న ఆయన కార్యలయంలోని ఓ టేబుల్ కింద మరో లక్షా 20వేల రూపాయల నగదును విజిలెన్స్ అధికారులు గుర్తించారు. భువనేశ్వర్‌లో రెండంతస్తుల భవనంలో 130 గ్రాముల బంగారాన్ని కూడా గుర్తించినట్లు విజిలెన్స్ వర్గాలు తెలిపాయి.

## శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ కూర్మారావు సస్పెండ్



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. నగరంలో డయేరియా ప్రబలడంతో ఒకరు మృతి చెందగా, 76 మంది ఆసుపత్రి పాలయ్యారు. విధుల్లో కమిషనర్ కూర్మారావు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీకాకుళం నగరంలోని పలు ప్రాంతాల్లో డయేరియా ప్రబలింది. దమ్మలవీధి, గోల్కొండ రేవు, కాకివీధి, మంగువారితోట తదితర ప్రాంతాలకు చెందినవారు అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చేరారు. మరోవైపు ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో ఇంటింటా సర్వే నిర్వహించింది. వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి స్వల్ప లక్షణాలతో బాధపడుతున్న వారికి చికిత్స అందిస్తోంది. నగరపాలక సంస్థ సిబ్బంది ట్యాంకర్లతో మంచినీటిని సరఫరా చేస్తున్నారు.

## కలుషిత నీరే అతిసారానికి ప్రధాన కారణం: సత్యకుమార్



**అమరావతి, పతాకం న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల ప్రబలిన అతిసార డయేరియా వ్యాధికి కలుషిత నీరే ప్రధాన కారణమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. శాసన మండలిలో వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన వివరణాత్మక సమాధానం ఇచ్చారు. ప్రజలకు సరఫరా అవుతున్న నీరు మురుగు నీటితో కలవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని ప్రాథమిక విచారణలో తేలిందని పేర్కొన్నారు. ఈ వ్యాధిని అరికట్టడానికి వైద్య శాఖ ఇప్పటికే రంగంలోకి దిగి బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రభుత్వం సూచిస్తోంది. వ్యాధి వ్యాప్తిని అదుపులోకి తెచ్చేందుకు ఓవర్ హెడ్ ట్యాంకులను నిరంతరం శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు. పైపులైన్లలో ఉన్న లీకేజీలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో క్లోరినేషన్ ప్రక్రియను పక్కాగా అమలు చేస్తున్నామని, నీటి నమూనాలను ఎప్పటికప్పుడు ల్యాబ్‌లకు పంపి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ రాజ్ శాఖతో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని సత్యకుమార్ వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

(మొదటిపేజీ తరువాయి)

## పెద్దపీట: లోకేశ్

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, కడప-చిత్తూరుల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్, నెల్లూరులో గ్లాస్, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైసెస్ వంటి క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒకే చోట ప్రధాన పరిశ్రమ లతో పాటు వాటికి అవసరమైన అను బంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లను నెలకొల్పడం ద్వారా బల మైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించడమే తమ లక్ష్యమని వివరించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో తయారయ్యే ప్రతి 100 ఏసీలలో 50 మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నాయని, డైకిన్, ఎల్జీ వంటి కంపెనీలు తమకు అవసరమైన కోర్సులను ఐటీఐలలో ప్రవేశపెట్టాలని కోరాయని చెప్పారు. పరిశ్రమల భాగస్వామ్యంతో కోర్సుల కరిక్యులమ్ మార్చి, యువతకు నాణ్యమైన శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, న్యాక్ ద్వారా 73,000 మందికి శిక్షణ ఇవ్వగా, వారిలో 40,000 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు.

### మా ఆదేశాలు అమలు చేయండి.. లేదంటే మళ్లీ రావాల్సిందే:

## సీఎస్ విజయానంద్‌కు హైకోర్టు వార్నింగ్




**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హైకోర్టుకు హాజరయ్యారు. గ్రూప్-1 పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులను నాన్ ఫోకల్ పోస్టులలోకి మార్చాలని ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హైకోర్టుకు హాజరయ్యారు. నేడు చీఫ్ సెక్రటరీను కోర్టు ముందు హాజరు కావాలని ధర్మాసనం ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా అమలు చేయలేదని భావిస్తున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తాము ఫోకల్, నాన్ ఫోకల్ పోస్టుల గురించి వివరణ కోరుతూ పిటిషన్ ఫైల్ చేశామని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టుకు చెప్పారు. చట్టంలో ఫోకల్, నాన్ ఫోకల్ పోస్టులు అనే వివరణ లేదని అడ్వకేట్ జనరల్ తెలిపారు. డిక్షనరీ నిర్వచనం ప్రకారం చేయాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలు అమలు చేస్తారా? లేదా? చెప్పాలని చీఫ్ సెక్రటరీను హైకోర్టు ప్రశ్నించింది. ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పాలని హైకోర్టు స్పష్టం చేసింది. రీజనబుల్ టైమ్‌లో అమలు చేస్తామని సీఎస్ విజయానంద్ సమాధానమిచ్చారు. ప్రభుత్వం 15 రోజులు సమయం అడిగింది. రెండు రోజులు సమయం కూడా ఇవ్వలేమని ధర్మాసనం చెప్పింది. రేపటిలోగా అమలు చేసి కోర్టుకు నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. రేపటిలోగా అమలు చేస్తే కోర్టుకు రావాల్సిన అవసరం లేదని ధర్మాసనం చెప్పింది. అమలు చేయకపోతే కోర్టుకు రావాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. 27/2018 నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలు జరిగాయని హైకోర్టులో ఈ ఏడాది ఫిబ్రవరి 11న రిట్ అప్పీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు అక్రమాలపై దర్యాప్తునకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సీఐడీ చీఫ్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. మరో సభ్యుడిగా సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తి నియమితులయ్యారు. దర్యాప్తునకు సంబంధించి సిట్‌కు అన్ని అధికారాలు అప్పగించారు. సోదాలు చేసేందుకు, ఆధారాల స్వాధీనానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి అధికారం ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్రంగా దర్యాప్తు చేసి ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వం సూచనలు చేసింది. ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై కొద్దిరోజులు కిందట ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయస్థానం పేర్కొంది. ఈ దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియోగించిన బార్ కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది. ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది. అయితే గ్రూప్-1 పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులను నాన్ ఫోకల్ పోస్ట్‌లోకి మార్చాలని ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం హైకోర్టుకు హాజరయ్యారు.

## 'డయేరియా' మరణాలపై ధర్మాన ప్రసాదరావు ఫైర్



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో ప్రబలిన డయేరియా బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గత 20 నెలల కూటమి పాలనలో ప్రజారోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు ప్రజలకు శాపంలా మారాయని మండిపడ్డారు. అతిసార వ్యాధితో జిల్లాలో నలుగురు ప్రాణాలు కోల్పోతే, ప్రభుత్వం మాత్రం కేవలం ఒకరు లేదా ఇద్దరే చనిపోయారని అబద్ధపు లెక్కలు చెబుతోందని ధర్మాన ఆరోపించారు. "వాంతులు, విరోచనాలతో ప్రజలు అల్లాడుతుంటే, సహాయం చేయాల్సింది పోయి పోస్టుమార్టం నివేదికలంటూ కాలయాపన చేస్తున్నారు. గత డిసెంబర్‌లోనూ బలగ ప్రాంతంలో ఇలాగే డయేరియా విజృంభించినా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదు. ప్రస్తుతం 100 మందికి పైగా రోగులు ఆసుపత్రుల పాలయ్యారు. మంచి ప్రభుత్వం అని స్టిక్కర్లు వేసుకోవడంపై ఉన్న శ్రద్ధ, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో లేదు" అని ధ్వజమెత్తారు. ప్రతి జిల్లాకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు అందించాలనే గత ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రైవేటీకరణ పేరుతో తుంగలో తొక్కారని ధర్మాన విమర్శించారు. రాజధాని పేరుతో డబ్బునంతా ఒకే చోట కుమ్మరిస్తూ, జిల్లాల అభివృద్ధిని గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. సాగుకు యూరియా అందక రైతులు, ఇంగ్లీషు మీడియం చదువులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యానికి మద్దతు ధర లేకపోగా, క్వింటాల్‌కు రెండు కిలోల చొప్పున అదనంగా దోచుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. శ్రీకాకుళం అభివృద్ధి కోసం కనీసం వెయ్యి కోట్లు అయినా ఖర్చు చేశారా? అని ప్రశ్నించిన ఆయన... ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత మొదలైందని హెచ్చరించారు. ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

# తూకాల్లో మోసాలకు చెక్ పెట్టేందుకు తనిఖీలు చేస్తున్న అధికారులు



**పాడేరు, పతాకం న్యూస్:** ఏజెన్సీలో రోజూ ఏదో ఒకచోట వారపు సంత జరుగుతుంటుంది. చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు తమ వ్యవసాయ, ఉద్యాన, అటవీ ఉత్పత్తులను ఇక్కడకు తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. ఈ క్రమంలో తూకాలపై తగిన అవగాహన లేకపోవడంతో వర్తకులు వారిని మోసగిస్తుంటారు. ఈ సమస్య చాలా ఏళ్లుగా కొనసాగుతున్నది. తూనిక రాళ్ల స్థానంలో డిజిటల్ కాటాలు వచ్చిన తరువాత కూడా తూకంలో మోసాలు జరుగుతూనే వున్నాయి. తాము ఇంటి వద్ద తూకం వేసిన దానికన్నా, సంతలో తూకం వేసినప్పుడు తక్కువ బరువు చూపిస్తున్నదంటూ పలువురు గిరిజనులు, ఆయా వ్యాపారులతో వాదనకు దిగుతున్నారు. దీంతో తూనికలు, కొలతల శాఖా అధికారులు కొద్ది రోజుల నుంచి వారపు సంతల్లో తనిఖీలను ముమ్మరం చేశారు.

గత నెల రోజుల్లో తూనికలు, కొలతల శాఖ అధికారులు మూడు బృందాలతో తనిఖీలను ముమ్మరం చేసి, మోసాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి మొత్తం 54 కేసులను నమోదు చేశారు. వారి నుంచి రూ. లక్షా 57 వేలు జరిమానా వసూలు చేశా రు. పెదబయలు సంతలో ఏడు కేసులు, అరకులోయలో 5, ముంచంగిపుట్టులో 13, హుకుంపేటలో 11, జీకేవీధిలో 3, కించుమండలో 10, కాశీపట్నం సంతలో 5 కేసులు నమోదు చేశారు. దీంతో వర్తకులు తూకంలో మోసాలకు పాల్పడాలంటే భయపడుతున్నారు. అయితే సంతల్లో తనిఖీలను మొక్కుబడిగా కాకుండా నిరంతరం కొనసాగించాలని గిరిజన రైతులు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక




**పాడేరు, పతాకం న్యూస్:** జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించినట్టు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎ.జగన్మోహనరావు తెలిపారు. తొలుత ఈ పోటీలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.విశ్వప్రసాద్, ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.సూరిబాబు ప్రారంభించారు. అండర్-18 విభాగంలో బాలురు, బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన బాలుర విభాగం నుంచి గుమ్మకోట పాఠశాలకు చెందిన పి.అజయ్, పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పి.కిరణ్‌బాబు, ఎం.నిఖిల్, ఎస్.దుర్గాప్రసాద్, కె.చైతన్యకుమార్, ఎం.చక్రధర్, కె.సందీప్ జాన్, ఓ.మోహిత్ కుమార్, బాలికల విభాగం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.లిఖిత, ఎస్.కావ్యశ్రీ, కె.కీర్తన, పి.అమృత వర్షిణి, ఎం.నవ్యశ్రీ, కె.రూపశ్రీ, ఎస్.మంజులరాణి, పి.స్వాతిలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. ఈ నెల 28, మార్చి ఒకటి తేదీల్లో విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.నాగేంద్రబాబు, ఎస్.దిలీప్ కుమార్, టి.లింగన్న, ఎం.భూపతిరాజు పాల్గొన్నారు.

# విద్యతో విద్యార్థులకు ఉన్నత అవకాశాలు

## ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య హరినాథ్





**మల్కాపురం, పతాకం న్యూస్ :** విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉన్నత విద్యలో అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్. హరినాథ్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ- ప్రతి ఒక్కరూ ఏదో ఒక మంచి హాబీని ఏర్పరచుకుని, అందులో ప్రావీణ్యత సాధించాలని అన్నారు. చక్కగా ఉపన్యసించడం, నాట్యం చేయడం, పాటలు పాడడం, సామాజిక సేవ చేయడం,కథలు- వ్యాసాలు వ్రాయడం వంటి ఏదో ఒక నైపుణ్యాన్ని విద్యార్థి స్థాయి నుంచి అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. విద్యాలయాలు కళలకు నిలయాలని,వ్యక్తిత్వ వికాస కేంద్రాలని,విజ్ఞాన వీచికలని అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ దేవి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# చింతపల్లి అభివృద్ధికి ప్రాధాన్యం



**చింతపల్లి, పతాకం న్యూస్:** స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన చింతపల్లి, పరిసర ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహం, రూ.20 లక్షల జడ్పీ నిధులతో మరమ్మతులు చేసిన జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు మండలాల్లో అభివృద్ధి పనుల కోసం రూ.10 కోట్లు కేటాయించామన్నారు. ఈ నిధులతో తాగునీటి పథకాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, శివారు గ్రామాలకు రహదారులు, సామాజిక భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించామన్నారు. నిరుపయోగంగా పడివున్న ఇక్కడ జడ్పీ అతిథి గృహాన్ని రూ.20 లక్షలతో మరమ్మతులు చేయించామన్నారు. దీంతో ఒక సూట్ రూమ్, నాలుగు గదులు, డైనింగ్ హాల్ అందుబాటులోకి వచ్చినట్టు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో వివిధ మండలాల్లో వున్న జిల్లా పరిషత్ అతిథి గృహాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తున్నామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కృష్ణాపురంలో పదో తరగతి వరకు స్థాయి పెంచిన ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. లంబసింగిలో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం ఈ ప్రాంతానికి తలమానికం కానుందన్నారు. మ్యూజియం అందుబాటులోకి వస్తే లంబసింగికి ఏడాది పొడవునా పర్యాటకులు వస్తారని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే చింతపల్లి కేంద్రంగా కొత్త అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, జీసీసీ మాజీ చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చింతపల్లి, జీకేవీధి ఎంపీపీలు కోరాబు అనుషదేవి, బోయిన కుమారి, జడ్పీటీసీ సభ్యులు పోతురాజు బాలయ్య, శివరత్నం, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, టీడీపీ గ్రామ అధ్యక్షుడు రీమల ఆనందరావు, ఏఎంసీ డైరెక్టర్ పెదిరెడ్ల బేతాళుడు, ఎంపీడీవో సీహెచ్.సీతామహాలక్ష్మి, పీఆర్ ఏఈఈ బాలకిశోర్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి నిధులు

# సమీకరించాలి: సతీష్ కుమార్



**మల్కాపురం, పతాకం న్యూస్ :** స్థానికంగా ఉన్న దాతల నుండి, పరిశ్రమల నుండి గ్రంథాలయాల అభివృద్ధికి వనరులను సమీకరించడంపై గ్రంథాలయాధికారులు దృష్టి పెట్టాలని ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెం రెడ్డి సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక మల్కాపురం లోని శాఖ గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠకులను ఉద్దేశించి ప్రసంగించారు. మల్కాపురం గ్రంథాలయ నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థానిక ప్రాచీన దేవాలయాల గురించి, రాష్ట్రంలో ఉన్న వివిధ దేవాలయాల చరిత్రల గురించి గ్రంథాలయాధికారులు సమాచారాన్ని సేకరించాలని అన్నారు. వారు గ్రంథాలయ సెస్ వసూళ్లకు జీవీఎంసీని సంప్రదించాలని అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయాన్ని నిర్వహించడంలో సహాయపడుతున్న సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథక యూనిట్ లను అభినందించారు. ప్రతి శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి శ్రీ వి. అజయ్ కుమార్, స్థానిక పాఠకులు పాల్గొన్నారు.

# అగమ్యగోచరంగా 30 మంది పిల్లల భవిష్యత్తు



**కొయ్యూరు, పతాకం న్యూస్:** మండలంలోని రాజేంద్రపాలెం పంచాయతీ జోగంపేట గ్రామంలో పాఠశాల లేకపోవడంతో సుమారు 30 మంది బడిఈడు పిల్లలు అక్షరజ్ఞానికి దూరమయ్యారు. మండల కేంద్రానికి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో వున్న ఈ గ్రామంలో సుమారు 50 గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ కుటుంబాల్లో దాదాపు 30 మంది బడిఈడు పిల్లలు వున్నారు. గ్రామంలో కనీసం ప్రత్యామ్నాయ పాఠశాల కూడా లేకపోవడంతో మూడు కిలోమీటర్ల దూరంలో వున్న సోలాబు గ్రామంలోని పాఠశాలకు వెళ్లి రావాలి. రోజూ ఆరు కిలోమీటర్లు నడవలేక చదువుకు దూరమయ్యారు. తల్లిదండ్రులు కూడా పాఠశాలకు వెళ్లాలని ఒత్తిడి చేయలేకపోతున్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం కనీసం ప్రత్యామ్నాయ పాఠశాల అయినా ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యా శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసినా.. ఫలితం లేకపోయిందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

# మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలి



**అచ్యుతాపురం, పతాకం న్యూస్:** ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకంలో 2019-2024 మధ్య మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను హౌసింగ్ ఈఈ శ్రీనివాస్ ఆదేశించారు. ఆయన అచ్యుతాపురం మండలం పూడిమడక, రాంబిల్లి మండలం రాజ్ కోడూరు లేఅవుట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్కో గృహ నిర్మాణానికి రూ.1.8 లక్షలు మంజూరు చేసిందని, నిధులు చాలక నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు. దీనిని గమనించిన కూటమి ప్రభుత్వం ఎస్సీ, బీసీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా మంజూరు చేసిందన్నారు. అచ్యుతాపురం మండలంలో మొత్తం 1,306 గృహాలు మంజూరు కాగా, అందులో 746 మాత్రమే పూర్తయాయని, 560 గృహాలు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయని చెప్పారు. జిల్లాలో అతిపెద్ద మత్స్యకార్ల గ్రామమైన పూడిమడకలో రెండు లేఅవుట్ల ద్వారా 191 గృహాలు మంజూరు కాగా, 96 గృహ నిర్మాణాలు పూర్తికాగా, 95 వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. కాగా రాంబిల్లి మండలంలో మొత్తం 1,116 గృహాలు మంజూరు చేయగా, 750 పూర్తికాగా 366 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. కేవలం రాజ్ కోడూరులో 71 ఇళ్లు మంజూరు కాగా, 53 పూర్తయాయని, 18 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. గృహ నిర్మాణాలను వీలైనంత త్వరలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

# మైనింగ్ అనుమతులు నిలుపుదల చేయాలి



**ఆనందపురం, పతాకం న్యూస్:** ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీ పరిధి ఇచ్చాపురం గ్రామ గిరిజనులు మైనింగ్ భయంతో ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ఆ అనుమతులను నిలుపుదల చేసి రైతులకు భరోసా కల్పించాలని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. సిఐటియు భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తితో కలిసి గ్రామాన్ని గంగారావు సందర్శించారు. అనంతరం గిరిజనులతో మాట్లాడారు. రియల్ ఎస్టేట్, మైనింగ్ పేరుతో జరుగుతున్న సర్వేలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. గిరిజనుల భూములను దళారులు కారు చౌకగా రాయించుకుని కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఇందులో వైసిపి నేత పందలపాక సర్పంచ్ ధవళ నాగేశ్వరరావు (బాకురుపాలెం పంతులు) పేరు ప్రధానంగా వినిపిస్తోందని పేర్కొన్నారు. ప్రకృతి సౌందర్యంతో నిండిన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చని, కానీ కొందరు చౌకగా భూములు సేకరించి ప్రహరీలు వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల మీదుగా పక్కా రోడ్లు వేయడానికి రైతుల నుంచి మాయమాటలు చెప్పి సంతకాలు తీసుకుంటున్నారని, ఈ రోడ్లు భవిష్యత్తులో మైనింగ్‌కు ఉపయోగపడే అవకాశం ఉందని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల దెయ్యాలమెట్ట, కోతికొండ ప్రాంతాల్లో మైనింగ్ కోసం సుమారు 15 హెక్టార్ల భూమిని సర్వే చేయడం వల్ల గ్రామంలో అలజడి నెలకొందన్నారు. గిరిజనులు తమ భూములు అమ్ముకోవద్దని, ఐకమత్యంతో ఉంటే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొవచ్చని చెప్పారు. గిరిజన కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి సాధ్యమని, టూరిజం అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణానికి హానికరమైన మైనింగ్‌ను ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ తమకు తెలియకుండా భూముల రిజిస్ట్రేషన్లు చేశారని, కొద్దిపాటి భూమి అమ్ముతామని చెప్పి పెద్ద మొత్తంలో భూములకు సంతకాలు తీసుకున్నారని వాపోయారు. గ్రామానికి రోడ్డు వేస్తామని చెప్పి సంతకాలు తీసుకుని ఇప్పుడు పంట పొలాలకు విస్తారమైన రోడ్లు వేయడానికి అనుమతులు కోరుతున్నట్లు చూపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజల పక్షాన సిపిఎం ఉంటుందని గంగారావు, ఆర్ఎస్ఎన్.మూర్తి తెలిపారు.

# రాంబిల్లి మండలంలో గ్రీన్ ఫీల్డ్ లిథియం ఫ్యాక్టరీ




**రాంబిల్లి, పతాకం న్యూస్:** అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో జిల్లాలో పరిశ్రమల ఏర్పాటకు భూ కేటాయింపులు జరిపారు. రాంబిల్లి మండలంలో రూ.8,175 కోట్ల భారీ పెట్టుబడులతో 'మెస్సర్స్ వారే ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్ ప్రైవేటు లిమిటెడ్ (డబ్ల్యూఈఎస్-ఎస్పీఎల్) గ్రీన్‌ఫీల్డ్ లిథియం అయాన్‌సెల్ గిగా ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందుకోసం 300 ఎకరాలను కేటాయించింది. సంవత్సరానికి 16 గిగావాట్ పవర్ సామర్థ్యంతో లిథియం అయాన్‌సెల్ గిగాఫ్యాక్టరీతో పాటు బ్యాటరీ ఎనర్జీ సోరేజీ సిస్టమ్ (బీఈఎస్ఎస్) తయారీ యూనిట్‌ను నెలకొల్పనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి రంగాలకు అవసరమైన విద్యుత్ నిల్వ సుదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కంపెనీలో ప్రత్యక్షంగా మూడు వేల మందికి, అనుబంధ రంగాల్లో పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. రాంబిల్లి మండలంలో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వేస్ ప్రైవేటు లిమిటెడ్ (యాక్షన్ టెసా) ఏర్పాటు చేయనున్న ఎండీఆర్ బోర్డులు, ఇతర ఇంటరీయర్ సామగ్రి కంపెనీకి సంబంధించి ప్రోత్సాహకాలు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ సంస్థ పెట్టుబడికి సంబంధించి ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీని ప్రభుత్వం ఆమోదించింది. మొత్తం అర్హత పొందిన పెట్టుబడులపై రూ.1,233.15 కోట్ల మేర ప్రోత్సాహకాలు, రూ.1,500 కోట్ల వరకు ఉత్పాదక కార్యకలాపాలకు సంబంధించి సబ్సిడీ సౌకర్యం కల్పించేందుకు మంత్రివర్గం నిర్ణయించింది.

## ఉచిత న్యాయ సేవలు వినియోగించుకోండి



**నరసన్నపేట, పతాకం న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అంది స్తున్న ఉచిత న్యాయ సేవలను పేద ఖైదీలు వినియోగించుకోవాలని ఆ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి కె.హరిబాబు అన్నారు. నరసన్నపేట సబ్‌జైలును ఆయన తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా నింధితులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సబ్‌జైలులో అందిస్తున్న భోజన సదుపాయాలపై ఆరా తీశారు. వచ్చే నెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈయన వెంట సబ్‌జైలు సిబ్బంది ఉన్నారు. ఉచిత న్యాయసేవలను వినియో గించుకోవాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. పాతపట్నం సబ్‌జైలును ఆకస్మికంగా సందర్శించారు. ఖైదీలతో మాట్లాడుతూ ఎవరికైనా న్యాయవాది లేకపోతే ప్రభుత్వమే న్యాయవా దిని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. సబ్‌జైలు సిబ్బంది ఉన్నారు.

## ఆర్టీసీని పరిరక్షించాలి




**అరసవల్లి, పతాకం న్యూస్:** ఆర్టీసీ సంస్థను పరిరక్షిం చాలని నేషనల్ మజ్దూర్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అప్పయ్య కోరారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్త్రీశక్తి పథకం అమలు తరువాత ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారన్నారు. గత 15 ఏళ్లుగా ఖాళీలను భర్తీ చేయ లేదని, తక్షణం తగు చర్యలు చేపట్టా లన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టడం సంతోషమేనని, అయితే వాటిని ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించాలని, ప్రైవేటు వ్యక్తులకు అప్పగించరాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 డిపోలను ఎత్తి వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ సిబ్బంది ప్రభుత్వానికి పూర్తి సహకారమందిస్తున్నా రని, అయితే మా భయాలను తెలియ జేసేందుకే రాష్ట్రంలోని 108 డిపోల్లో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో 2వ డిపో కార్యదర్శి నవీన్‌బాబు, 1వ డిపో కార్యదర్శి లక్ష్మణరావు, టీఆర్ కుమార్, రియాజ్, ఇజాజ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## మోడీకి ఘన స్వాగతం పలికిన నెతన్యాహు



**ఇజ్రాయెల్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. టెల్ అవీవ్‌లోని బెన్-గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మోదీకి ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా విచ్చేసి, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి ఘనస్వాగతం పలికారు. 2017లో తొలిసారి ఇజ్రాయెల్‌లో పర్యటించిన మోదీ, మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆ దేశ గడ్డపై అడుగుపెట్టడం ఇరు దేశాల మధ్య బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టం ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగించనుండటం. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించబోతున్న మొట్టమొదటి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించనున్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని నెస్సెట్ భవనాన్ని భారత త్రివర్ణ పతాక వర్ణాలతో అలంకరించడం విశేషం. ఈ గౌరవం ప్రపంచంలోని అతికొద్ది మంది నేతలకు మాత్రమే దక్కుతుంది. పర్యటనలో భాగంగా ఇరువురు నేతలు పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రేపు జరగనున్న ఉన్నత స్థాయి సమావేశంలో ఆర్థిక, భద్రత, రక్షణ, సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో కీలక ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేయనున్నాయి. ముఖ్యంగా రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతికత బదిలీపై చర్చలు జరగనున్నాయి. మరోవైపు, మోదీ రాకను పురస్కరించుకుని ఇజ్రాయెల్ మీడియా 'నమస్తే.. షాలోమ్' అంటూ ఫ్రంట్ పేజీ కథనాలతో స్వాగతం పలికింది. "మోదీ, నెతన్యాహుల మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం కేవలం ఇద్దరు నేతల మధ్య సంబంధం మాత్రమే కాదు, ఇది రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న దృఢమైన బంధం" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం పేర్కొంది. పర్యటనలో భాగంగా మోదీ ప్రవాస భారతీయులతో కూడా సమావేశమై, వారితో సంభాషించనున్నారు.

# అప్పన్న చందనోత్సవానికి పక్కాగా ఏర్పాటు చేయాలి



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** అప్పన్న చందనోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నట్టు కలెక్టర్ డాక్టర్ ఎం.ఎన్.హరింధర ప్రసాద్ చెప్పారు. ఆయన దేవదాయ, పర్యాటక శాఖ అధికారులతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది కూడా గత ఏడాది మాదిరిగా సుమారు 2.2 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్టు అంచనా వేస్తున్నామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ఉత్సవ విజయవంతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనువంశిక ధర్మకర్త కుటుంబీకులు తొలిదర్శనం చేసుకున్న తరువాత వేకువజామున 3 నుంచి 5 గంటల వరకు మాత్రమే ప్రత్యేక స్లాట్లు కేటాయించడం ద్వారా ప్రముఖులకు దర్శనాలు కల్పిస్తామన్నారు. సాధారణ భక్తులకు ఉదయం 3 గంటల నుంచి రాత్రి 10-11 గంటల వరకు దర్శనాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఉదయం 5 గంటలలోపు మాత్రమే అంతరాలయ దర్శనాలు ఉంటాయన్నారు. ఆలయ ప్రాంగణంలోకి సెల్‌ఫోన్‌లను అనుమతించబోమన్నారు. ఏప్రిల్ 20న చందనోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో సివిల్, ఎలక్ట్రికల్ పనులన్నింటినీ మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్‌తోపాటు పర్యాటక శాఖ ఈడీ కల్యాణి, సింహాచల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జె.వెంకటరావు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

## డయేరియా అదుపులోనే ఉంది: కలెక్టర్



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** శ్రీకాకుళంలోని దమ్మలవీధి, గుడివీధి, మంగువారితోట, కాకివీధి ప్రాంతాల్లో ప్రబలిన అతిసారం ప్రస్తుతం అదుపులోనే ఉందని, ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 'శ్రీకాకుళంలో ఇప్పటివరకు మొత్తం 52 డయేరియా కేసులు నమోదయ్యాయి. బాధితులను రిమ్స్, కిమ్స్, జెమ్స్ వంటి ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నాం. దురదృష్టవశాత్తూ ఒకరు మృతి చెందారు. ఐదుగురు ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.10లక్షల పరిహారాన్ని అందజేస్తాం. ప్రభావిత ప్రాంతాల్లో 24 గంటలూ వైద్యశిబిరాలు, యూపీహెచ్‌సీల వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం. ప్రతివీధికి ఒక వైద్యబృందం, శానిటేషన్, ఇంజనీరింగ్ ప్లానింగ్ బృందాలను కేటాయించి పారిశుద్ధ్య పనులు, పైపులైన్లు లీకేజీల తనిఖీలు వేగవంతం చేశాం. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశాం. 9 మంది కీలక అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అత్యవసర పరిస్థితుల కోసం దమ్మలవీధిలో నాలుగు అంబులెన్స్‌లు నిరంతరం అందుబాటులో ఉంచాం. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది. ప్రతి సచివాలయం పరిధిలో పది ప్రత్యేక బృందాలతో ఇంటింటా సర్వే నిర్వహిస్తూ స్వల్ప లక్షణాలు ఉన్నవారికి తక్షణ చికిత్స అందిస్తున్నాం. మునిసిపల్ నీటి సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసి ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాం. సేకరించిన నీటి నమూనాలను ఇప్పటికే ల్యాబ్‌కు పంపగా, ఆ నివేదిక అందిన తర్వాత డయేరియా ప్రధాన కారణాలను శా స్త్రీయంగా విశ్లేషిస్తాం' అని తెలిపారు. సమావేశంలో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, నగర పాలక సంస్థ కమిషనర్ కూర్మారావు తదితరులు పాల్గొన్నారు. డయేరియా ప్రబలిన నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించడం, క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం సమీక్షించడం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 08942-229080 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు చేయాలి



**పార్వతీపురం, పతాకం న్యూస్:** జిల్లాలో మార్చి రెండు నుంచి 13వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఏపీ ఓపెన్ స్కూల్‌పరీక్షలకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతికి ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇంటర్ విద్యార్థులకు రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. పరీక్షలను మూడుఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షిస్తాయన్నా రు. పదో తరగతి పరీక్షలకు 23 మంది ఇన్విజిలేటర్లను, ఇంటర్ విద్యార్థుల కోసం 15 మంది ఇన్విజిలేటర్లను కేటాయించామన్నారు. పది పరీక్షలకు రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు కలిపి 568 మంది, ఇంటర్ రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు 356 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. పరీ క్షకేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సమావేశంలో డీఆర్వో హేమలత, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు పాల్గొన్నారు. మార్ట్ ప్రాజెక్టు అమలుతో జిల్లాలో గ్రామీణ ఆర్థిక ముఖచిత్రం మా రాలని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. మన్యం జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో మార్ట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్ట తెలిపారు కలెక్టర్ కార్యాలయ సమా వేశ మందిరంలో మార్ట్ అమలుపై కలెక్టర్ సంబంధిత శాఖాధికారులతో సమీక్షించారు. జిల్లాలోని రైతులు,పాడి రైతులు, గ్రామీణ వృత్తిదారుల ఆదాయాన్ని మెరుగుపరచడం ప్రాజెక్టు ఉద్దేశమన్నారు. సమావేశంలో ఐటీడీఏ ఏపీవో మురళీధర్, డీఆర్‌డీఏ పీడీ ఎం.సుధారాణి పాల్గొన్నారు. రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో డీటీ, సర్వేయర్ల డిప్యుటేషన్లు రద్దు చేయాలని జలవనరులశాఖ ప్రత్యేక ప్రధా న కార్యదర్శి జి.సాయిప్రసాద్ కలెక్టర్లను కోరారు. రెవెన్యూ తదితర అంశాలపై అమ రావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సీసీఎల్ఏ ముఖ్య కమిష నర్ జి.జయలక్ష్మితో కలిసి వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. రీసర్వే జరిగే గ్రామా ల్లోని సర్వేయర్లు తప్పనిసరిగా సంబంధిత గ్రామంలోనే ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు.

## రోడ్డు లేదు... ప్రమాదం వెంట స్కూలుకు ప్రయాణం..!

### సరైన రహదారి లేక నడిచి వెళ్తున్న గిరిజన విద్యార్థులు



**కురుపాం (మన్యం), పతాకం న్యూస్:** జిల్లాలో డోలి మోతలు ఉండవని, ఎక్కడైనా అలాంటి ఘటనలు కనపడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేసిన ప్రకటనలు పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి బి. అనిల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో పలు గిరిశిఖర గ్రామాలను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... కురుపాం మండలం వలసబల్లేరు పంచాయితీ పరిధిలోని కొత్తగూడ గ్రామానికి ఇప్పటికీ సరైన రహదారి సదుపాయం లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామం నుంచి వలసబల్లేరు సచివాలయం వరకు సుమారు 2 కిలోమీటర్ల దూరం బిటి రోడ్డు లేకపోవడంతో ప్రజలు నడిచి ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ముఖ్యంగా 12 మంది గిరిజన విద్యార్థులు ప్రతిరోజూ రాళ్లు, దుమ్ము, మట్టి మధ్య కాలినడకన పాఠశాలకు వెళుతున్నారని, పేర వర్షాలు పడినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని, చెక్‌డ్యామ్ దాటి, అడవి మార్గాల్లో ప్రయాణించడం ప్రాణాపాయంగా మారుతుందని తెలిపారు. అత్యవసర వైద్య పరిస్థితులు వచ్చినా రోగులను మోసుకెళ్లాల్సిన దుస్థితి ఉందని చెప్పారు. "డోలి గ్రామాలు లేవని అధికారులు చెబుతున్నా, వాస్తవానికి కొత్తగూడ గ్రామం పరిస్థితి డోలి గ్రామాన్ని తలపిస్తోంది" అని విమర్శించారు. గిరిజన గ్రామాల అభివఅద్ధి పేరుతో పెద్ద పెద్ద హామీలు ఇస్తున్నా, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడ గ్రామం నుంచి వలసబల్లేరు వరకు తక్షణమే బిటి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడికి దిగుతామని హెచ్చరించారు.

## అగ్రిగోల్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకోవాలి



**రామభద్రపురం, పతాకం న్యూస్:** అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్లు, ఏజెంట్ల సంక్షేమ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, సీపీఐ కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని ఆరికతోటలో ఉన్న అగ్రిగోల్డ్ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అసెంబ్లీ సమావేశాల్లో అగ్రిగోల్డ్‌పై ప్రభుత్వం ఒక ప్రక టన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే మార్చి రెండో తేదీ నుంచి రిలేదీక్షలు, ఐదు నుంచి నిరవదిక నిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఈవీ నాయుడు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అరేలమ్మ, పార్వతీపురం మన్యం సీపీఐ జిల్లా కార్యదర్శి ఆర్‌వీఎస్ కుమార్ పాల్గొన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ కార్మికులకు అన్యా యం చేస్తోందని సీపీఐ కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాల నాగేశ్వరరావు ఆరోపించారు. ఆరికతోటలో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాము కార్పొరేట్లకే తాము వ్యతిరేకమని, పరిశ్రమలకు కాదని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ధారాదత్తం చేయడానికి మోదీ ప్రభుత్వం కుయక్తులు పన్నుతోందన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలో పేదలకు అండగా వామపక్ష పార్టీలు మాత్రమే పోరాటాలు చేస్తాయని తెలిపారు.

### ఘోర రోడ్డు ప్రమాదంలో
# 10 మంది మృతి!



**బీహార్, పతాకం న్యూస్:** బిహార్‌లోని భాగల్‌పూర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది వరకు మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే అధికారులు మాత్రం ఇప్పటి వరకు నాలుగు మరణాలను ధృవీకరించారు. ఖరీక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బగరీ వంతెన సమీపంలో నేషనల్ హైవే 31పై ఈ ప్రమాదం జరిగింది. అతివేగంగా దూసుకొచ్చిన ఒక ట్రక్కు పికప్ వ్యాన్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ సందర్భంగా పలు వాహనాలు ఒకదానికి ఒకటి తాడకంతో ప్రమాదం తీవ్రత పెరిగింది. తొలుత ట్రక్కు పికప్ వ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. ట్రక్కు తాకిడికి నియంత్రణ కోల్పోయిన పికప్ వ్యాన్, పక్కనే వెళ్తున్న ఈ-రిక్షాను ఢీకొట్టింది. ఈ క్రమంలో అక్కడ నిలిపి ఉంచిన ఒక బస్సును కూడా ఈ వాహనాలు ఢీకొట్టాయి. క్షతగాత్రులను బిహ్పూర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నవారిని జవహర్‌లాల్ నెహ్రూ ఆసుపత్రికి తరలించారు. అయితే, మృతులందరూ నవ్‌గచ్చియా నివాసితులుగా తెలుస్తోంది.

## రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్: రాహుల్ గాంధీ



**భోపాల్, పతాకం న్యూస్:** యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్ని అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత, రైతుల ప్రయోజనాలు, పార్లమెంటరీ వ్యవస్థ అన్నీ ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన రైతు మహాచౌపాల్ సభలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే తన పుస్తకంలోని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన రాహుల్, చైనా ట్యాంకులు సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు ఆదేశాల కోసం రక్షణ మంత్రికి ఫోన్ చేసినా స్పందన రాలేదని నరవణే రాశారని చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఎవరూ స్పందించలేదని ఆయన పేర్కొన్నారని తెలిపారు. చివరికి యుద్ధ నిర్ణయం ప్రధాని తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాని స్పందించలేదని, ఆర్మీ చీఫ్‌ను ఒంటరిగా వదిలేశారని రాహుల్ వ్యాఖ్యానించారు. యుద్ధం చేయాలా వద్దా అన్నది రాజకీయ నిర్ణయమని, అది సైన్యానికి మోపలేమని స్పష్టం చేశారు. ఇక ఇండో-- యూఎస్ ట్రేడ్ ఒప్పందంపై కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో కుదిరిన ఈ ఒప్పందం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకమని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ఉందని చెప్పారు. ఐదు నెలల పాటు వ్యవసాయ ఉత్పత్తుల అంశం కారణంగా ఈ ఒప్పందం నిలిచిపోయిందని, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వం కూడా అంగీకరించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్లి నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫోన్ చేసి ఒప్పందానికి సిద్ధమని చెప్పారని ఆరోపించారు.

## మంత్రి లోకేష్ పనితీరును ప్రశంసించిన ఏపీ హైకోర్టు




**అమరావతి, పతాకం న్యూస్:** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చూపిన చొరవను కోర్టు అభినందించింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# విజయవాడలో 100 విద్యుత్ బస్సులు ఏర్పాటు



**విజయవాడ, పతాకం న్యూస్:** విద్యుత్ బస్సులు త్వరలో నగరంలో పరుగులు పెట్టనున్నాయి. ఇందులో భాగంగా రవాణా శాఖ అధికారులు విజయవాడకు 100 బస్సులు కేటాయించారు. ప్రధానంగా విద్యాధరపురం డిపోలో వీటి నిర్వహణ కేంద్రం ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఒప్పంద ప్రక్రియ అనేది పూర్తయింది. దాంతో మరో ఆరు నెలల్లో బస్సులు రోడ్డు పైకి రానున్నాయి. అంతేకాకుండా కాలుష్యనివారణకు పీఎం-ఈ-బస్ సేవా పథకం ద్వారా నడుపుతున్నప్పటికీ వాటి నిర్వహణకు అయ్యేటటువంటి వ్యయాన్ని మాత్రం కలిసి పంచుకోనున్నాయి. దాదాపు 7,000 లీటర్ల డీజిల్ ఆదా: బస్సులను ఓ సారి పరిశీలిస్తే ప్రస్తుతం 400 సిటీ బస్సులు ఉన్నాయి. అయితే ఇప్పుడు కొత్త బస్సుల రాకతో అవసాన దశలోని బస్సులను తొలగిస్తారు. ఫలితంగా దాదాపు 7,000 లీటర్ల డీజిల్ వరకు ఆదా అవుతుండటం గమనార్హం. తిరుపతి ఐఐటీ బృందం గతంలో చేపట్టిన అధ్యయనంలో విజయవాడలో కార్బన్?మోనాక్సైడ్ ఆందోళనకరంగా ఉందని గుర్తించింది. విద్యుత్ బస్సులతో మాత్రం కొంతవరకు కాలుష్యం తగ్గుతుందని చెప్పవచ్చు.

అంతేకాకుండా విద్యుత్ నిర్వహణ కేంద్రం ఏర్పాటుతో విద్యాధరపురం డిపో రూపురేఖలను మార్చనున్నారు. మెరక పనులు, ప్లాట్‌ఫారాలు, అధికారులు, నిర్వాహకుల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇతర సివిల్ పనులకు రూ. 12.5 కోట్లను కేటాయించారు. అందుకు 6,000 కేవీ సామర్థ్యంతో సబ్?స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్? నిర్మాణం, 5 బస్సులకు ఒక్కోటి చొప్పున 20 ఛార్జింగ్ పాయింట్లు. వైరింగ్, ఇతర ఎలక్ట్రికల్ సామగ్రికి గాను దాదాపు రూ. 10.5 కోట్లను వినియోగించనున్నారు. ఇందుకు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులను సమకూర్చుకోనుంది. పినాకిని మొబిలిటీ సంస్థకు బస్సుల నిర్వహణ బాధ్యతను అప్పగించారు. మొత్తం 250 మంది డ్రైవర్లను ఈ సంస్థ సమకూరుస్తుండగా 250 మంది కండక్టర్లను సైతం ఆర్టీసీ సర్దుబాటు చేస్తుంది. దీని ప్రకారం ఒక్కో సీటుకు గాను మొత్తం 40 సీట్లు ఉంటాయి. అంతేకాకుండా ఉచిత బస్సు ప్రయాణం సైతం వర్తించనుంది. మొత్తంగా 100 ఎలక్ట్రిక్ బస్సులను 11 మార్గాల్లో నడపనున్నారు. పెట్రోల్, డీజిల్ వాహనాల వాడకాన్ని తగ్గిస్తూ పర్యావరణాన్ని రక్షించేందుకు ఎలక్ట్రిక్ బస్సులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2023 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ-బస్ సేవా పేరిట ఓ పథకాన్ని తీసుకొచ్చింది. పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో 10,000 ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని ఈ సేవా పథకాన్ని ప్రారంభించింది. విద్యుత్ బస్సుల కోసం ఏపీలో 11 డిపోలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకుగానూ సివిల్, విద్యుత్ పనులకు కేంద్రం నిధులు సమకూర్చనుంది. ఏ ఏ జిల్లాలో కొత్త డిపోల నిర్మాణం చేపట్టనున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

పీఎం-ఈబస్ సేవ పథకం కింద కేంద్రం రాష్ట్రంలోని 11 నగరాల్లో ఏపీఎస్?ఆర్టీసీకి 750 విద్యుత్ బస్సులను కేటాయించిన విషయం తెలిసిందే. వీటి కోసం ఆయా డిపోల్లో కేంద్ర నిధులతో సివిల్?, విద్యుత్ పనులు చేపట్టనున్నారు. ఇప్పటికే విజయవాడ, నెల్లూరు, గుంటూరు, విశాఖకు 100 బస్సుల చొప్పున కేటాయించారు.

అదే విధంగా కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళగిరి, కడప, మంగళం (తిరుపతి), అనంతపురం, కర్నూలుకు 50 బస్సులు చొప్పున కేటాయించారు. ఈ బస్సులను పుణెకు చెందిన పినాకిల్ సంస్థ నడపనుంది. ఈ బస్సుల కోసం ఆ డిపోల్లో వివిధ నిర్మాణాలు, విద్యుత్ పనులు చేపట్టాల్సి ఉంది.

# పాలు కల్తీ చేస్తే మరణ శిక్ష.. ఫుడ్ సేఫ్టీ అధికారుల హెచ్చరికలు



**విజయవాడ, పతాకం న్యూస్:** రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో పలు ఉమ్మడి జిల్లాల్లో ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్ధక అధికారులు దాడులు నిర్వహించారు. పాల బూత్‌ల నుంచి శాంపిల్స్ సేకరించారు. పాలు కల్తీ జరిగినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని, మరణ శిక్ష విధించే అవకాశం కూడా ఉంటుందని అధికారులు స్ట్రాంగ్ వార్నింగ్ సైతం ఇచ్చారు. విజయవాడలోని పాల బూత్‌లపై ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్ధక అధికారులు దాడులు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్ధక అధికారులు మాట్లాడారు. విజయవాడలోని 6 పాల బూత్‌లపై తనిఖీలు చేశామని అధికారులు తెలిపారు. 6 పాల బూత్‌ల నుంచి పాల శాంపిల్స్ సేకరించామన్నారు. లేబరేటరీ నుంచి మూడు రోజుల్లో రిజల్ట్ వస్తుందని తెలిపారు. పాలు కల్తీ చేసినట్టు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్లాస్టిక్ కానీ, అల్యూమినియం డబ్బాల్లో కానీ పాలను నిల్వ చేయవద్దు. కేవలం స్టెయిన్లెస్ స్టీల్ క్యాన్లలో మాత్రమే పాలను నిల్వ చేయాలని అధికారులు సూచించారు. అయితే ఫుడ్ సేఫ్టీ కమిషనర్, కలెక్టర్ ఆదేశాలతో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం దాడులు నిర్వహిస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పాలలో కల్తీ చేస్తే మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉందని తెలిపారు. పాల కల్తీ మామూలు నేరం కాదు మర్డర్ చేసిన నేరం కన్నా పెద్ద నేరంగా పరిగణించబడుతుందన్నారు. కృష్ణలంక సెంటర్, వన్ టౌన్, పంట కాలవ రోడ్డు, కరెన్సీ నగర్, ప్రసాదంపాడు ప్రాంతాలలో లూజ్ మిల్క్ అమ్మే వారిపై దాడులు నిర్వహించామని అధికారులు వెల్లడించారు. "ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో ఫుడ్ సేఫ్టీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ పాల విక్రయ కేంద్రాల్లో దాడులు నిర్వహిస్తున్నాం. ఉదయం 7 గంటల నుంచి వివిధ సెంటర్?లో తనిఖీ చేశాం. శాంపిళ్ల సేకరించి, టెస్ట్?ల కోసం ల్యాబ్? పంపిస్తాం. ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వచ్చినా ఫుడ్ సేఫ్టీ అధికారులకు గానీ పోలీసులకు సమాచారం ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటాం." అని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలియజేశారు. పాలు చాలా చిక్కగా ఉండటానికి పిండి పదార్థాలు కలుపుతారన్నారు. పిండి పదార్థాలు కలిపారని అనుమానం వస్తే పాలలో అయోడిన్ వేస్తే పాలు మొత్తం కూడా నీలిరంగులోకి మారుతాయని తెలిపారు. పాలు చేతుల మధ్య నలిపితే ఉంటే పిండి బయట పడే అవకాశం ఉంటుందన్నారు. పాలు చిక్కదనం, వెన్నశాతం అధికంగా చూపించడం కోసం వెజిటేబుల్ ఆయిల్స్ కూడా కలుపుతారన్నారు. వెజిటేబుల్స్ ఆయిల్ కలిపితే పాలు చాలా జిడ్డుగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. పాలు టెస్ట్ చేసినప్పుడు ఏదైనా చేదు కనుక అనిపిస్తే ఖచ్చితంగా దాంట్లో వెజిటేబుల్ ఆయిల్స్ కలిసి ఉన్నట్లుగా భావించాలని అధికారులు తెలిపారు.

### అనధికారికంగా
## వరలక్ష్మి డెయిరీ నిర్వహణ ..

- **వరలక్ష్మి డెయిరీలో పాలల్లో ఇథలీన్ గ్లైకాల్ కలవడంతోనే ప్రమాదం**
- **అధికారుల దర్యాప్తులో నిర్ధారించినట్లు సమాచారం**



**రాజమహేంద్రవరం, పతాకం న్యూస్:** రాజమహేంద్రవరంలో పాల కల్తీకి శీతలీకరణ యంత్రంలో కూలెంట్?గా వినియోగించిన ఇథలీన్ గ్లైకాలే కారణమని అధికారులు భావిస్తున్నారు. ఇథలీన్ గ్లైకాల్ కలవడం వల్లే కిడ్నీ సమస్యలకు దారి తీసిందని అనుమానిస్తున్నారు. ఇథలీన్ గ్లైకాల్ కలవడం వల్లే కిడ్నీ సమస్యలకు దారితీసిందని అనుమానిస్తున్నారు. రాజమహేంద్రవరంలో కిడ్నీలు దెబ్బతిని ఐదుగురి మరణానికి కారణమైన పాల కల్తీ కారణాలను అధికారులు భిన్న కోణాల్లో విశ్లేషించారు. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన పాల వ్యాపారి గణేశ్ అనధికారికంగా వరలక్ష్మి డెయిరీని నిర్వహిస్తున్నారు. డెయిరీని పరిశీలించగా అందులోని శీతలీకరణ కేంద్రంలో ఈనెల 15న కూలెంట్ లీకై ఓ క్యాన్?లోని పాలల్లో కలిసినట్లు అధికారులు గుర్తించారు. అతను రోజూ 3 క్యాన్లలో 120 లీటర్లు పాలు సేకరిస్తారు. వాటిని మర్నాడు ఇళ్లకు సరఫరా చేస్తాడు. అయితే ఈనెల 15వ తేదీన కూలెంట్ లీకై ఓ క్యాన్ పాలల్లో కలిసిన విషయాన్ని గణేశ్ గుర్తించలేదు. దీంతో వాటినే 16న ఇళ్లకు రోజులాగానే యథావిధిగా సరఫరా చేశాడని తేల్చారు. ఈనెల 17న శీతలీకరణ యంత్రానికి మరమ్మతులు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇథలీన్ గ్లైకాల్‌ను కార్లు, హెచ్‌వీఏసీ సిస్టమ్స్, ట్రక్కులు, పరిశ్రమల్లోని చిల్లర్‌లో మాత్రమే కూలెంట్‌గా వాడతారు. పెయింట్లు, ప్లాస్టిక్, డీ-ఐసింగ్ ద్రవాలు, బ్రేక్ ఫ్లూయిడ్‌లు, పాలిస్టర్ ఫైబర్ల తయారీలోను కూడా వినియోగిస్తారు. డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల్లో దీన్ని వినియోగించరు. ఇథలీన్ గ్లైకాల్ లీకై పాలల్లో కలిస్తే అత్యంత ప్రమాదకరం. కాబట్టి డెయిరీల్లో సురక్షితమైన, ఫుడ్ గ్రేడ్ ప్రొపైలీన్ గ్లైకాల్‌ను వినియోగిస్తారు. అయితే కొన్ని అనధికారిక డెయిరీలో ఖర్చు తక్కువని ప్రొపైలీన్ గ్లైకాల్‌కి బదులు ఇథలీన్ గ్లైకాల్ వాడుతుంటారు. వరలక్ష్మి డెయిరీలోనూ దీన్నే వినియోగించినట్లు అనుమానిస్తున్నారు. ఇథలీన్ గ్లైకాల్ అత్యంత ప్రమాదకరమైనది. ఇది 100 నుంచి 200 మిల్లీ లీటర్లు మనిషి శరీరంలోకి వెళ్లినా ప్రాణాంతకరంగా మారుతుందని అధికారులు చెప్తున్నారు. ఇథలీన్ గ్లైకాల్ తాగిన అరగంట నుంచి సుమారు 12 గంటల వరకు కూడా మద్యం సేవించినట్టుగా మత్తుగా ఉంటుంది. అదే విధంగా తలనొప్పి, నిద్రమత్తు, వికారం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని, 12 నుంచి 24 గంటల వరకు శ్వాస తీవ్రంగా తీసుకోవడం, గుండె దడ, రక్తపోటు తగ్గడం వంటి లక్షణాలు తలెత్తుతాయి. 24 నుంచి 72 గంటల వ్యవధిలో మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతింటాయి. కాల్షియం ఆక్సలేట్ క్రిస్టల్స్ ఏర్పడి మూత్రపిండాలు విఫలమవుతాయి. నొప్పి, మూత్రం తక్కువగా రావడం లేదా పూర్తిగా ఆగిపోవడం జరుగుతుందని అధికారులు చెప్తున్నారు. మెదడు, ఊపిరితిత్తులు, నరాలు, గుండె సమస్యలు కూడా తలెత్తుతాయి. తక్షణ చికిత్స అందించకపోతే ప్రాణాలు పోతాయి. ఇథలీన్ గ్లైకాల్ తీపిగా ఉంటుంది. చిన్న పిల్లలు, పెంపుడు జంతువులు పొరపాటునైనా తాగకుండా చేదు రుచిని ఇచ్చే మిశ్రమాన్ని దానికి కలుపుతారు. గణేశ్? ఈనెల 16న సరఫరా చేసిన పాలు కూడా చేదుగా ఉన్నట్లు కొందరు బాధితులు చెప్పారు. దీంతో కూలెంట్ కలిసిందని అధికారులు ఒక అంచనాకు వచ్చారు.

# కౌలు రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**పల్నాడు, పతాకం న్యూస్:** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందించాలని, రాయితీ రుణాలివ్వాలని, పెండింగ్ ప్రాజెక్టుల కోసం బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో నరసరావుపేటలోని గాంధీ పార్క్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన 30 గంటల దీక్ష ముగిసింది. ఈ సందర్భంగా సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ మాట్లాడుతూ కౌలు రైతుల రక్షణ కోసం కొత్త కౌలు చట్టం తేవాలని, గుర్తింపు కార్డులు, పంట రుణాలు, నష్టపరిహారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాటలు చెప్పి అధికారంలోకి వచ్చేది మీరు–నమ్మి ఓట్లేసి మోసపోయేది రైతులా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంఘం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ పల్నాడు, ప్రకాశం జిల్లాలను సస్యశ్యామలం చేసే వరికపూడిసెల ఎత్తిపోతల పథకం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందన్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.శివనాగరాణి మాట్లాడుతూ యూరియాను అధిక ధరలకు అమ్ముతున్నా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖాధికార్లు పట్టించుకోవడం లేదని అన్నారు. రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. దేశంలో ఆహార సంక్షోభం ఏర్పడక ముందే కేరళ తరహా విధానాలు, స్వామి నాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, విమోచన చట్టం తేవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జి.పిచ్చారావు, కె.రామారావు, జి.రవిబాబు, కె.ఆంజనేయులు, ఎం.ఆంజనేయులు, పి.మహేష్, టి.హనుమంతరావు, అమరలింగేశ్వరరావు, గోపీచంద్ పాల్గొన్నారు.

## హిందూపురం జిల్లా అదనపు కోర్టుకు బాంబు బెదిరింపు



**హిందూపురం, పతాకం న్యూస్:** హిందూపురం జిల్లా అదనపు కోర్టుకు బాంబు బెదిరింపు కలకలం రేపింది. ఆర్‌డిఎక్స్ బాంబు పేలుతుందని ఎల్‌టిటిఈ ఉగ్రవాద సంస్థ పేరు మీద కోర్టు సిబ్బందికి మెయిల్ వచ్చింది. హిందూపురం కోర్టుకు బాంబు పెట్టామని మెయిల్ రావడంతో అప్రమత్తమైన జిల్లా ఏఓ హిందూపురం అదనపు జిల్లా జడ్జికి సమాచారం ఇచ్చారు. దీంతో స్థానిక కోర్టువారు వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కోర్టు ఆవరణకు చేరుకొని సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో బాంబు కనిపించకపోవడంతో ఆకతాయిలు చేసిన పనిగా నిర్ధారించారు. బాంబు బెదిరింపుతో రెండు గంటల పాటు కోర్టు సేవలు నిలిచిపోయాయి.

## ఎమ్మెల్యే ధూళిపాళ్ల తల్లి ఇంట్లో చోరీ కేసులో వైసీపీ సర్పంచి అరెస్టు

**గుంటూరు, పతాకం న్యూస్:** పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో ఈనెల 16వ తేదీన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తల్లి ప్రమీలా దేవి నివాసంలో జరిగిన చోరీ కేసులో ఐదుగుర్ని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. నిందితుల నుండి రూ.69.25 లక్షల బంగారం, వెండి ఆభరణాలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. తాళం వేసి ఉన్న ఇంట్లోకి ప్రవేశించి బీరువాను పగలగొట్టి 42 సవర్ల బంగారం, 10.5 కిలోల వెండి, రూ.లక్ష నగదును నిందితులు చోరీ చేశారని, పొన్నూరు రూరల్ సిఐ కృష్ణయ్య కేసు దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా వారు నేరం అంగీకరించారన్నారు. నిందితుల్లో సత్తనపల్లి రాకేష్ (పెదపాడు), కొక్కిలగడ్డ ఆశీర్వాదం, (ఈతముక్కలపాలెం), జల్లి డైన్‌కుమార్ (ఏలూరు), గుడిపూడి రఘు (వైసిపి సర్పంచి, ఏలూరు రూరల్ మండలం), నక్కా దుర్గా ప్రసాద్ (ఏలూరు), సత్తెనపల్లి లక్ష్మి (ఏలూరు), డి. చిన్నబాబు (చాటపర్రు), పి.కె.శ్యాముల్ ఉన్నట్లు చెప్పారు. మరో ముగ్గురు పరారిలో ఉన్నారన్నారు.



# జనాభా లెక్కల నమోదు పక్కాగా చేయాలి




**గుంటూరు, పతాకం న్యూస్:** జనాభా లెక్కల నమోదు పక్కాగా చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. జనాభా లెక్కల సేకరణ – 2027 ఇళ్ల జాబితా తయారీ, కుటుంబ జనాభా గణన అంశంపై జిల్లా, మున్సిపల్ కార్పొరేషన్, మండల స్థాయి అధికారుల మూడ్రోజుల రోజుల శిక్షణ కార్యక్రమం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ 2027లో నిర్వహించే జనాభా లెక్కల సేకరణ 16వది కాగా స్వాతంత్ర్యం వచ్చాక 8వది అని, ప్రపంచంలోనే పురాతనమైన జనాభా లెక్కల సేకరణ అని చెప్పారు. జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్(హెచ్‌ఎల్‌ఓ), రెండవ దశ పాపులేషన్ ఎన్యుమరేషన్ (పిఇ) జరుగుతుందని తెలిపారు. ఈసారి నిర్వహించే జనాభా లెక్కల సేకరణకు ఒక ప్రత్యేకత ఉందని మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టినట్లు చెప్పారు. గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ డేటా సేకరణ కోసం నియమించే ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమర్ధవంతమైన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. డేటా సేకరణపై జనాభా లెక్కల విజయవంతం ఆధారపడి ఉంటుందన్నారు. జనాభా లెక్కల కార్యనిర్వహణ అధికారి, జాయింట్ డైరెక్టర్ జి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను డిజిటల్ విధానంలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, అందుకు అనుగుణంగా మొబైల్ అప్లికేషన్, వెబ్ పోర్టల్‌ను రూపొందించినట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లలో ఎన్యూమరేటర్ ద్వారా ఇంటింటికి వెళ్లి సొంత మొబైల్ ఫోన్‌లను ఉపయోగించి లేదా స్వంత పరికరాన్ని తీసుకువెళ్లి డేటా సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి సందర్శన ద్వారా ఎన్యూమరేటర్ ధృవీకరించడం జరుగుతుందన్నారు. వెబ్ పోర్టల్ (జవీవరే) ద్వారా నిర్వహణ, పర్యవేక్షణ జరుగుతుందని, వెబ్ మ్యాపింగ్ యాప్ ద్వారా జియోకోడెడ్ హౌస్‌లిస్టింగ్ బ్లాక్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. జనగణన ఆంధ్రప్రదేశ్‌లో రెండు దశల్లో నిర్వహిస్తారని, మొదటి దశలో మొదటగా ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు గృహ పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఆస్తుల డేటాను తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# హైబీపీ ఉంటే చాలా జాగ్రత్తగా ఉండాలి..!



అధిక రక్తపోటు ఇప్పుడు సర్వసాధారణంగా మారిందని చెప్ప వచ్చు. చాలా మంది ఇది అతి పెద్ద సమస్య కాదని భావిస్తారు కానీ ఇది నిశ్శబ్దంగా అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. గుండె నుండి మూత్రపిండాల వరకు అనేక ముఖ్యమైన అవయవాలకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. అధిక రక్తపోటు ఇప్పుడు సర్వసాధారణంగా మారిందని చెప్పవచ్చు. చాలా మంది ఇది అతి పెద్ద సమస్య కాదని భావిస్తారు కానీ ఇది నిశ్శబ్దంగా అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. గుండె నుండి మూత్రపిండాల వరకు అనేక ముఖ్యమైన అవయవాలకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. జీవన శైలిలో మార్పులు, ఆహారపు అలవాట్లల్లో మార్పులు చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు సమస్య నుండి చాలా సులభంగా బయట పడవచ్చు. అయితే అన్నిసార్లు రక్తపోటును నియంత్రించకపోవచ్చు. కనుక వైద్యులు రక్తపోటును నియంత్రించడానికి మందులను సూచిస్తూ ఉంటారు. చాలా మంది రక్తపోటు మందులను వాడుతూ ఉంటారు. అయితే వీటిని తీసుకునే సమయంలో చాలా మంది చేసే కొన్ని తప్పుల కారణంగా ఈ మందులు ప్రభావవంతమైన ఫలితాలను ఇవ్వవు. రక్తపోటు మందులు ప్రభావవంతమైన ఫలితాలను ఇవ్వడానికి కొన్ని చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. ఈ మందులను తీసుకునే సమయంలో కొన్ని చేయకూడని పనులు కూడా ఉంటాయి. రక్తపోటు మందులు తీసుకునే సమయంలో చేయాల్సిన, చేయకూడని పనుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

రక్తపోటు నియంత్రణకు వైద్యులు సూచించిన మోతాదులో మందులు తప్పకుండా వాడాల్సిందే. మందుల విషయంలో మోతాదు, సమయాన్ని వైద్యుల సూచన మేరకు పాటించాల్సిందే. మందులను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలో స్థిరమైన స్థాయిలు ఎల్లప్పుడూ నిర్వహించబడతాయి. మందులను తీసుకుంటూనే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి. శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలి. చక్కటి జీవనశైలిని పాటించడం వల్ల తీసుకునే మందుల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. అలాగే రక్తపోటు మందులను వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలుసుకోవడం కూడా చాలా మంచిది. కొన్నిసార్లు ఈ మందులు కాళ్ల వాపు, పొడి దగ్గు, మైకం వంటి దుష్ప్రభావాలను కలిగిస్తాయి. కనుక మందులను వాడే సమయంలో అటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. రక్తపోటును పర్యవేక్షించడానికి క్రమం తప్పకుండా వైద్యుడితో తనిఖీ చేయించుకోవాలి. దీంతో మందుల్లో సర్దుబాట్లు చేసుకునే అవకాశం ఉంది. అలాగే వైద్యుడిని సంప్రదించడానికి ముందు నుండే ఇంట్లో రక్తపోటును పరీక్షించుకోవాలి. రీడింగ్‌లను నమోదు చేసి ఉంచుకోవాలి. రక్తపోటుకు మందులను వైద్యుడిని సంప్రదించిన తరువాతే వాడాలి. వైద్యుడిని సంప్రదించకుండా ఇష్టం వచ్చినట్టు మందులను వాడకూడదు. నచ్చినట్టు మందులను వాడడం వల్ల అనారోగ్య సమస్యలు ఎక్కువయ్యే అవకాశం ఉంది. అలాగే మందులు వాడడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది కదా అని కొందరు వెంటనే మందులు తీసుకోవడం తగ్గిస్తారు. ఇలా చేయడం అస్సలు సరైన పద్ధతి కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల రక్తపోటు మరింత ఎక్కువయ్యి హైపర్ టెన్షన్ వస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు. అలాగే రక్తపోటుకు మందులు వాడే వారు ఇతర అనారోగ్య సమస్యలకు వాడే మందుల గురించి వైద్యుడికి ముందుగానే చెప్పడం మంచిది. రక్తపోటుతో బాధపడే వారు నీటిని ఎక్కువగా తీసుకోవాలి. శరీరం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉండేలా చూసుకోవాలి. మద్యం తాగడం మానేయాలి. మందులను వాడే విషయంలో ఇలా తగిన జాగ్రత్తలు తీసుకుంటూనే జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. పొటాషియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలి. ఒత్తిడి అదుపులో ఉండేలా ధ్యానం, యోగా వంటివి చేయాలి. ఇలా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ రక్తపోటు మందులను వాడడం వల్ల మందుల ప్రభావం అధికంగా ఉంటుదని వైద్యులు తెలియజేస్తున్నారు.

# ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం

## మార్చి 6 నుంచి మూడు రోజులపాటు వేడుకలు



**విజయవాడ, పతాకం న్యూస్:** దేశంలోని ప్రధాన శక్తి ఆలయాల్లో ఒకటైన విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో మార్చి 6 నుంచి మూడు రోజులపాటు కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఈవో శీనానాయక్ సంబంధిత అధికారులు, పండితులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవంపై భారీ అంచనాలు : ఇంద్రకీలాద్రిపై ఈ కుంభాభిషేక మహోత్సవాలు మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ వేడుకలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు పాల్గొంటారని, భారీగా ప్రజలు తరలివస్తారనే అంచనాలు ఉండడంతో అధికారులు, పండితులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు చేశారు. ఆగమశాస్త్రం ప్రకారం ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి ద్వాదశ వర్ష నియమం ప్రకారం ఆలయంలోని దైవిక శక్తిని పునరుద్ధరించడానికి కుంభాభిషేకం నిర్వహించడం శాస్త్రోక్తమని పండితులు పేర్కొన్నారు. దేవాలయ కలశం ముఖభాగంలో కుంభానికి దేశంలోని పుణ్య నదులు, తీర్థాలు, సప్త సముద్రాల జలాలను ఉంచుతారు. యాగశాలలో వాటిని మంత్రాలతో పూజించి, అభిషేకం చేస్తారు. ఆ తర్వాత కంచికామకోఠి పీఠాధిపతి స్వామి విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా మార్చి 6 నుంచి కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.

మార్చి 6న యాగశాల ప్రవేశం, గణపతి పూజ, దీక్షాధారణ, అఖండదీపారాదన, అంకురార్పణ, అగ్రిప్రతిష్టాపన వంటివి ఉంటాయి. మార్చి7న వివిధ పవిత్ర నదీ, సముద్ర జలాలతో అష్టోత్తర కలశస్థాపన పూజ వంటివి నిర్వహిస్తారు. మార్చి 8 విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి రోజున ఉదయం 9.34 గంటలకు కనకదుర్గమ్మ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో కుంభాభిషేకం జరుగుతుందని అధికారులు వెల్లడించారు.

కుంభాభిషేకానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. ఎంత భక్తి భావంతో భక్తులు వస్తారో, అంతే పవిత్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. పిల్లలు, వృద్ధులకు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. దసరా పండుగ సమయంలో రోజుకు లక్ష మంది వచ్చినప్పుడు ఎలాగైతే అన్ని సదుపాయాలు కల్పించామో, ఇప్పుడు కూడా రోజుకు మూడు లక్షల మంది వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం చూసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఈసారి కూడా కుంభాభిషేకాన్ని విజయవంతంగా జరిగేలా చేస్తామని అన్నారు. ఆలయాన్ని సందర్శించే భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుందని పోలీసు కమిషనర్?ఎస్వీ రాజశేఖర బాబు అన్నారు. గత సంవత్సరం మూల నక్షత్రం రోజున లక్షా ముప్పై వేల మంది అమ్మవారిని దర్శించుకుంటే, ఈ ఏడాది రెండు లక్షల మంది వచ్చారని చెప్పారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఉండడం, ఆలయాన్ని దర్శించుకుంటే మంచి జరుగుతుందనే ఆలోచనతో భక్తులు అధికంగా వస్తున్నారనన్నారు. అందువలన కుంభాభిషేకానికి కూడా ఎలా వస్తారో అంచనా వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# 40 దేశాల నుంచి కోళ్లు, కోడిగుడ్లపై నిషేధం

## విధించిన సౌదీ అరేబియా.. జాబితాలో భారత్, చైనా



**సౌదీ అరేబియా:** ప్రజారోగ్యం, ఆహార భద్రతను దృష్టిలో ఉంచుకుని గల్ఫ్ దేశం సౌదీ అరేబియా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 దేశాల నుండి కోళ్లు (పౌల్ట్రీ), గుడ్ల దిగుమతిపై సౌదీ ఫుడ్ అండ్ డ్రగ్ అథారిటీ సంపూర్ణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతర్జాతీయంగా వ్యాపిస్తున్న వివిధ రకాల అంటువ్యాధులు, ముఖ్యంగా ప్రమాదకరమైన బర్డ్ ఫ్లూ తదితర వైరస్ ల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. సౌదీ ప్రభుత్వం విడుదల చేసిన ఈ తాజా జాబితాలో భారత్‌తో పాటు చైనా, జర్మనీ, బ్రిటన్, జపాన్, ఇండోనేషియా, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాలు ఉన్నాయి. వీటితో పాటు మరో 16 దేశాల్లోని నిర్దిష్ట ప్రాంతాలపై పాక్షిక ఆంక్షలు విధించింది. వీటిలో అమెరికా, ఆస్ట్రేలియా, ఇటలీ, ఫ్రాన్స్ వంటి దేశాలు ఉన్నాయి. అంతర్జాతీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఈ దేశాల జాబితాను సవరిస్తామని అధికారులు వెల్లడించారు. అయితే, ఈ నిషేధం కేవలం పచ్చి మాంసం, గుడ్లకు మాత్రమే వర్తిస్తుందని సౌదీ అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తగిన ఉష్ణోగ్రత వద్ద ఉడికించిన (ఎమ్ఫ్-తీమ్ఫ్వస) పౌల్ట్రీ ఉత్పత్తులకు ఈ నిషేధం నుండి మినహాయింపు ఇచ్చారు. వైరస్ వ్యాప్తి చెందే అవకాశం లేని విధంగా ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు, ధృవీకరించబడిన సంస్థల నుండి వస్తే అనుమతిస్తామని పేర్కొన్నారు.

## తైవాన్‌లో భూకంపం

**తైవాన్:** తైవాన్‌లో స్వల్ప భూకంపం చోటుచేసుకుంది. తైవాన్ ఈశాన్య కౌంటీ యిలాన్ తీరంలో 5.6 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు వాతావరణ విభాగం తెలిపింది. భూకంప కేంద్రం 66.8 కి.మీ (41.5 మైళ్లు) లోతులో, కౌంటీ ప్రభుత్వ స్థానం నుండి 16.9 కి.మీ దూరంలో మరియు తీరప్రాంత జలాల్లో ఉందని పేర్కొంది. భూకంపం ధాటికి రాజధాని తైపీలో భవనాలు కొద్దిసేపు కంపించాయి. తైవాన్ రెండు టెక్టోవిన్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉందని మరియు భూకంపాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపింది. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన నివేదికలు రావాల్సి వుంది.




# జింబాబ్వే మ్యాచ్‌కు అందుబాటులో రింకు సింగ్



టీమ్ఇండియా ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్. సెన్సేషనల్ బ్యాటర్ రింకు సింగ్ మళ్లీ టీమ్ఇండియా జట్టుతో చేరనున్నాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ వల్ల మంగళవారం జట్టును వీడిన రింకు బుధవారం సాయంత్రానికి భారత్ శిబిరంలో చేరనున్నట్లు బ్యాటింగ్ కోచ్ షితాన్షు కోటక్ వెల్లడించాడు. కాగా, తన తండ్రి కంచన్‌చంద్ సింగ్ రీసెంట్‌గా అనారోగ్యానికి గురవ్వడంతో మంగళవారం రింకు సింగ్ జట్టును వీడాడు. ఆయనను గ్రేటర్ నోయిడాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దీంతో రింకు అత్యవరస పరిస్థితుల్లో వరల్డ్‌కప్ నుంచి మధ్యలోనే వెళ్లాల్సి వచ్చింది. ఇక సూపర్ 8లో తదుపరి మ్యాచ్‌లో రింకు బరిలో దిగే ఛాన్స్ ఉంది. కాగా, గురువారం చెన్నై వేదికగా జింబాబ్వేతో భారత్ తలపడనుంది. సెమీస్‌కు చేరాలంటే ఇరుజట్లకు ఈ మ్యాచ్‌లో నెగ్గడం తప్పనిసరి

# సవాళ్లను అధిగమించటంలో టీమిండియా వెనుకంజ



231/5, 238/7, 271/5. టీ20 ప్రపంచకప్ ఆరంభానికి ముందు భారత్ తొలుత బ్యాటింగ్ చేసిన మ్యాచ్‌ల్లో చేసిన స్కోర్లు ఇవి. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన చివరి మూడు మ్యాచ్‌ల్లో 209 లక్ష్యాన్ని 28 బంతులు ఉండగానే ఊదేయగా.. 154 పరుగుల టార్గెట్‌ను 10 ఓవర్లలోనే ముగించారు. తొలుత బ్యాటింగ్ చేసినా, రెండో ఇన్నింగ్స్‌లో బ్యాట్ పట్టినా.. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వంటి మేటి జట్లపైనే సూర్యకుమార్ సేన ఈ గణాంకాలు నమోదు చేసింది. ఆధునిక టీ20 క్రికెట్‌లో అసమాన వీరోచిత బ్యాటింగ్ విన్యాసాలు భారత్‌ను ఇతర జట్లకు అందనంత ఎత్తులో నిలిపాయి. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్ ఓవర్‌కు 12కు పైగా పరుగులు సాధించింది. టీమ్ ఇండియా జోరు చూశాక.. టీ20 ప్రపంచకప్‌లో 300 పరుగుల స్కోరు ఖాయమనే భావన కలిగింది. గ్రూప్ దశలో చిన్న జట్లు సైతం పోటీలో ఉండగా.. భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంటే 300 కొట్టవచ్చనే అంచనాలు బలంగా వినిపించాయి. టీ20 ప్రపంచకప్‌లో అంచనాలు తలకిందులు అయ్యాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అసలు సమరంలో పూర్తి భిన్నంగా ఆడుతోంది. వరల్డ్‌కప్‌కు ముందు చూపించిన విన్యాసాల్లో ఇప్పుడు సగమైనా కనిపించటం లేదు. అందుకు కారణాలు లేకపోలేదు!.

టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో గత రెండేళ్లుగా భారత్ ఎక్కువగా స్వదేశంలో టీ20 సిరీస్‌లు ఆడింది. భారత్ ఆడిన పిచ్‌ల్లో వైవిధ్యం లోపించింది. సహజంగా భారత్‌లో పిచ్‌లు తొలుత ఫ్లాట్‌గా ఉంటాయి. మంచు కురిసే కొద్దీ బ్యాటింగ్‌కు మరింత అనువుగా మారుతుంది. దీంతో ఛేదన సులభతరం అవుతుంది. ప్రపంచకప్ పిచ్‌లు అందుకు భిన్నంగా ఉన్నాయి. దీనికి తోడు దక్షిణాఫ్రికా బౌలర్లు మెరుగైన సన్నద్ధత ఆ జట్టుకు ఉపయోగపడింది. పేసర్లు స్లో బాల్స్‌ను తెలివిగా ప్రయోగించారు. భారత్, దక్షిణాఫ్రికా మ్యాచ్ ముంగిట ఆఫ్ స్పిన్‌పై భారత టాప్-3 బ్యాటర్ల ఆటతీరుపై ఎక్కువగా చర్చ నడిచింది. పార్ట్‌టైమ్ ఆఫ్ స్పిన్నర్ ఎడెన్ మార్‌క్రామ్ నెట్స్‌లో ఎక్కువగా బౌలింగ్ సాధన చేశాడు. ఆఫ్ స్పిన్‌ను ఎదుర్కొనేందుకు అభిషేక్, కిషన్, తిలక్ ఆశించిన స్థాయిలో సిద్ధం కాలేదు. పవర్‌ప్లే తర్వాత పరుగుల వేట కష్టమవుతుందనే భావనలో కిషన్, అభిషేక్, తిలక్ అనవసర దూకుడుకు వెళ్లారు. ఫలితంగా ఫటాఫట్‌గా వికెట్లు పతనం అయ్యాయి. భారత్ ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో మూడింట తొలి ఓవర్లోనే ఆఫ్ స్పిన్‌కు ఓపెనర్ వికెట్ కోల్పోయింది. అయినా, ఈ బలహీనతను అధిగమించేందుకు తగినంత శ్రద్ధ వహించలేదు. దక్షిణాఫ్రికా లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ల కోసం అక్షర్ పటేల్‌ను పక్కనపెట్టి ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌ను తుది జట్టులోకి తీసుకున్నారు. ఆఫ్ స్పిన్ సవాల్‌కు సఫారీ బ్యాటర్లు మెరుగ్గా సిద్ధమయ్యారు. సుందర్ మాయను సులువుగా తిప్పికొట్టారు. భారత టాప్ ఆర్డర్ ఇక్కడ విఫలమైంది. ఫలితంగా భారత్ దారుణ పరాజయం చవిచూసింది.




# 'ది కేరళ స్టోరీ-2'కు సెన్సార్ సెగ.. 16 కోతలు..




బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా వస్తున్న రెండో భాగం విడుదలకు ముందే వివాదాల సుడిగుండంలో చిక్కుకుంది. చిత్రంలోని సున్నితమైన అంశాలు, హింసాత్మక దృశ్యాలపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్ సీ) ఉక్కుపాదం మోపింది. కేవలం డైలాగులకే పరిమితం కాకుండా, విజువల్స్ విషయంలోనూ బోర్డు అత్యంత కఠినంగా వ్యవహరించడం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రానికి సంబంధించి సెన్సార్ బోర్డు మొత్తం 16 మార్పులను సూచించింది. వీటిలో ప్రధానంగా అత్యాచారానికి సంబంధించిన ఒక సుదీర్ఘమైన దృశ్యాన్ని పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. సమాజంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, అటువంటి హింసాత్మక విజువల్స్‌కు తావులేదని బోర్డు స్పష్టం చేసింది. ఇక రొమాంటిక్ సీన్ల విషయానికి వస్తే.. ఒరిజినల్ వెర్షన్‌లో ఉన్న ముద్దు సీన్ల నిడివిని ఏకంగా 50 శాతానికి తగ్గించేశారు. శృంగారభరిత దృశ్యాల విషయంలో రాజీ పడకూడదని సెన్సార్ సభ్యులు నిర్ణయించారు.

కేవలం దృశ్యాలే కాకుండా, చిత్రంలోని కొన్ని కీలక సంభాషణలు కూడా మార్పులకు గురయ్యాయి. సమాజంలోని కొన్ని వర్గాలను కించపరిచేలా ఉన్న పదాలను తొలగించి, వాటి స్థానంలో అర్థం మారకుండా ఉండే ప్రత్యామ్నాయ పదాలను చేర్చాలని మేకర్స్‌కు సెన్సార్ బోర్డు సూచించింది. దేశ సార్వభౌమాధికారం, మతపరమైన సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకూడదని సెన్సార్ బోర్డు గట్టిగా నొక్కి చెప్పింది. దీంతో చిత్ర యూనిట్ ఈ మార్పులన్నింటికీ అంగీకరించి 'ఖ/యూ' సర్టిఫికెట్ పొందినట్లు సమాచారం. ఈ సినిమా తొలి భాగం కేరళలో జరిగిన మత మార్పిడుల నేపథ్యంలో వచ్చి దేశవ్యాప్తంగా చర్చలకు దారితీసింది. ఇప్పుడు రెండో భాగంలోనూ అటువంటి వివాదాస్పద అంశాలనే టచ్ చేసినట్లు సెన్సార్ కట్‌లను బట్టి అర్థమవుతోంది. అయితే, సెన్సార్ బోర్డు విధించిన ఈ ఆంక్షలు సినిమాను ఏ మేరకు దెబ్బతీస్తాయి? లేక ఈ వివాదాలే సినిమాకు మరింత పబ్లిసిటీ తెచ్చి పెడతాయా? అన్నది వేచి చూడాలి. ఏదేమైనా, సినిమా నిడివి తగ్గినా.. ప్రభావం మాత్రం తగ్గకూడదని దర్శకుడు సుదీప్తో సేన్ బృందం భావిస్తోంది.

## వరుస ఫ్లాపులు.. ఆశలన్నీ 'లెనిన్' మీద పెట్టుకున్న

# భాగ్యశ్రీ బోర్సే



ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికి ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే.

ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ - సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.




# నేడు విజయ్ - రష్మిక పెళ్లి



దక్షిణాది చిత్ర పరిశ్రమలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నల వివాహ వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ జంట గురువారం మూడు ముళ్ల బంధంతో ఒకటి కాబోతోంది. సినీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు ఇప్పటికే ఉదయ్‌పూర్ చేరుకోగా, రేపు జరగబోయే ప్రధాన వివాహ ఘట్టం కోసం అభిమానులు వేయి కళ్లతో వేచి చూస్తున్నారు. విజయ్, రష్మికల జంటకు సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ప్రకృతి ఒడిలో, చారిత్రక కట్టడాల మధ్య జరుగుతున్న ఈ వేడుకలకు సంబంధించిన విశేషాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ మధ్యాహ్నం 12 గంటల తర్వాత కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య 'హల్దీ' (పసుపు) వేడుక అట్టహాసంగా జరిగింది. ఇక సాయంత్రం 7 నుండి 8 గంటల సమయంలో రంగురంగుల కాంతుల మధ్య 'మెహందీ' వేడుకను ప్లాన్ చేశారు. జరిగిన 'సంగీత్' వేడుకలో విజయ్, రష్మిక తమ డ్యాన్స్‌లతో అతిథులను ఉర్రూతలూగించినట్లు తెలుస్తోంది. సంప్రదాయ బద్ధంగా సాగే వేడుకలకు కాస్త భిన్నంగా, ఈ జంట తమ పెళ్లి వేడుకల్లో సరదా ఆటపాటలకు పెద్దపీట వేశారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు, స్నేహితుల కోసం ప్రత్యేకంగా "విరోష్ ప్రీమియర్ లీగ్" పేరుతో ఒక ప్రైవేట్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుక కోసం వారిద్దరి పేర్లు, పెళ్లి తేదీ చెక్కిన ఒక చిన్న క్రికెట్ బ్యాట్‌ను కూడా ప్రత్యేకంగా తయారు చేయించడం విశేషం. దీనికి సంబంధించిన ఫొటోలను రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకోవడంతో అభిమానులు ఖుషీ అవుతున్నారు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**